RNI NO APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక | The Voice of Telangana
మంగళవారం ; 28 ; జూలై ; 2026

# టీబీజీకేఎస్‌లో చేరిన పి వి కె 5 సూపర్వైజర్లు

- టీబీజీకేఎస్ చేరిన వారికి కండువాలు కప్పిన వద్దిరాజు







**కొత్తగూడెం సింగరేణి =**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 ప్రాంతంలో పనిచేస్తున్న సూపర్వైజర్లు( ఓవర్ మెన్స్) టీబీజీకేఎస్లోకి చేరారు. కొత్తగూడెం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ యూనియన్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ సమక్షంలో చేరిన సూపర్వైజర్లకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూనియన్ లోకి చేరిన కార్మికులుమాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తమకు ఓవర్ మెన్స్ గా ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు.కెసిఆర్ వలనే సింగరేణి కార్మికుల కు కారుణ్య నియామకాలు అనేక హక్కులు రావడం జరిగింది అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంలోకి గోల్కొండ నవీన్, ఎస్.కె అలీమ్,సబ్బని వినీత్,వసీమ్,అజీజ్ తేదీ తమ కృతజ్ఞత భావాన్ని చూపించారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సంయుక్త కార్యదర్శి వసికర్ల కిరణ్ సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, ఈశ్వర్ , వెంకటేష్, సూరజ్,అశోక్,రాములు, అన్వర్, వల్లల రాయాలింగు,కోటేశ్వరరావు,తిరుపతి పాల్గొన్నారు.

# కేశవపురంలో అధ్వానంగా రహదారులు.. బురదలోనే డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల జీవనం

**పారిశుద్ధ్య సమస్యలతో డెంగ్యూ, మలేరియా భయం..**

**అధికారులు స్పందించాలని గ్రామస్థుల విజ్ఞప్తి**





**తల్లాడ, జూలై 27 (తెలంగాణ వాణి):**
తల్లాడ మండలం కేశవపురం గ్రామంలో రహదారులు అధ్వానంగా మారడంతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీకి వెళ్లే రోడ్లు పూర్తిగా బురదమయంగా మారడంతో నిత్యం అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో డ్రైనేజీలు పూడికతో నిండిపోయి మురుగు నీరు నిల్వ ఉంటోందని, దీంతో దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. బ్లీచింగ్, శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టడంలో గ్రామ పంచాయతీ నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు.గ్రామ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గ్రామ సర్పంచ్, పంచాయతీ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు.అలాగే గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలని, డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో రహదారులు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలోని ఇతర సమస్యలపై కూడా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ పర్వతం రాజేశ్వరి



**జూలూరుపాడు జూలై 27 (తెలంగాణ వాణి) :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు హైస్కూల్ నందు విద్యార్థులకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ నేషనల్ సెక్రెటరీ పర్వతం రాజేశ్వరి. మాట్లాడుతూ పోక్సో చట్టం ,ఆన్లైన్లో మోసాలు, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, బాల కార్మికుల విద్యా హక్కు చట్టం వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం తదితర చట్టాలపై స్కూళ్లలో అవేర్నెస్ ప్రోగ్రాంలో పర్వతం రాజేశ్వరి విద్యార్థులకు అవగాహన సదస్సులో తెలియ పరచడం జరిగింది. అదేవిధంగా పోలీస్ ఏఎస్ఐ శ్రీనివాసరావు, హై స్కూల్ హెచ్ఎం లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ. చట్టాల పైన అవగాహన తెచ్చుకోవాలని. సెల్ ఫోన్లు ల కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా విద్యార్థులకు వారు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ బృందం పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగుతో నీటి వనరులను పరిరక్షించాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్..21 రైతు వేదికల్లో మూడు రోజుల పాటు విత్తన మేళా**

**యూరియా కొరత లేదు అవసరమైన ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయి**

**మధిర రైతు వేదికలో విత్తన మేళాను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం,మధిర, జూలై:27 (తెలంగాణ వాణి):**
ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నీటి వనరులను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.సోమవారం మధిర మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు విత్తన మేళాను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం లోటు ఏర్పడటంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని,ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు కూడా క్రమంగా తగ్గుతున్నందున రైతులు సాగు ప్రణాళికలో మార్పులు



చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా కంది, పెసర, మినుములు,జొన్న,సజ్జలు, కూరగాయలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలు సులభంగా అందుబాటులో ఉండేలా జూలై 27 నుండి 29 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 21 రైతు వేదికల్లో విత్తన మేళాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రతి మండలానికి ఒక రైతు వేదిక చొప్పున ఈ మేళాలను నిర్వహిస్తున్నామని, రైతులు తమకు సమీపంలోని రైతు వేదికను సందర్శించి నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. వానాకాలం-2026 సీజన్‌కు ఖమ్మం జిల్లాకు మొత్తం 35,267 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించబడిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ప్రైవేట్ డీలర్ల వద్ద 231.77 మెట్రిక్ టన్నులు (5,150 బస్తాలు), సహకార సంఘాల వద్ద 2,292.25 మెట్రిక్ టన్నులు (50,938 బస్తాలు), మార్క్‌ఫెడ్ ఖమ్మం వద్ద 3,153.96 మెట్రిక్ టన్నులు (70,088 బస్తాలు), సీఆర్పీ కమిషనర్ రిజర్వ్ పూల్‌లో 7,698.355 మెట్రిక్ టన్నులు (1,71,074 బస్తాలు), కంపెనీ గోదాముల్లో 991 మెట్రిక్ టన్నులు (22,022 బస్తాలు) అందుబాటులో ఉన్నాయని వివరించారు. మొత్తం 3,19,272 యూరియా బస్తాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలో ఇప్పటివరకు యూరియా యాప్ ద్వారా 1,27,377 మంది రైతులు 3,90,762 బస్తాలను బుక్ చేసుకోగా, అందులో 3,52,172 బస్తాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎటువంటి యూరియా కొరత లేదని, రైతులు అనవసర ఆందోళన చెందకుండా తమ సమీపంలోని సహకార సంఘాలు, ఎరువుల విక్రయ కేంద్రాల నుంచి అవసరమైన యూరియాను కొనుగోలు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు,సిపిఓ శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు,రైతులు, తదితరులు ,పాల్గొన్నారు.

# హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**తల్లాడ, జులై 27 (తెలంగాణ వాణి):**
అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 ఉండే విధంగా జీవోను తయారుచేసి సమగ్ర చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ తల్లాడహమాలి బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారంతల్లాడ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఏఎస్ఓ కు వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు ప్రసంగిస్తూ సివిల్ సప్లైమిల్లులలో పనిచేస్తున్న గుమస్తా, ఆపరేటర్ (మేస్త్రీ), దినసరి కూలీలు, బట్టీ పైన పని చెసే మహిళా కూలీలు , వాచ్మెన్లకు కూడా చట్టబద్ధ హక్కులు అమలు కావటం లేదు. రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తనశుద్ధి, స్పిన్నింగ్, జిన్నంగ్, డిస్టిలరీస్ & బ్రేవరీస్, మార్కెట్లు లాంటి మిల్లులు, సంస్థల్లో, షాపుల్లో పనిచేసే కార్మికులకు చట్టాలన్నీ వర్తిస్తాయని ప్రభుత్వం చెబుతున్నది. ఫ్యాక్టరీస్ యాక్ట్ పి.ఎఫ్.. ఇ.ఎస్.ఐ., గ్రాట్యూటీ, ప్రమాద నష్టపరిహార చట్టం, బోనస్ లాంటి చట్టాలు వీరికి ఖచ్చితంగా అమలు చేయాలి. 10 మంది కార్మికులు పని చేసే సంస్థ ఈఎస్ఐ అమలు చేయాలి. 20 మంది దాటితే పి.ఎఫ్. వర్తిస్తాయి. లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లించాలి. మస్టర్ రోల్స్ పాటించాలి. కానీ ఇవేవి యజమానులు అమలు చేయడం లేదు. వీటిని అమలు చేయాల్సిన ప్రభుత్వం




వాటి గురించి పట్టించుకోవడం లేదు. కార్మికులు సంఘటితంగా సంఘాలు స్థాపించుకున్న చోట మాత్రమే కొన్ని చట్టాలు అమలు చేయించుకోగలుగుతున్నారు. కార్మికులకు చైతన్యం లేనిచోట యజమానులు ఇష్టారాజ్యమే కొనసాగుతున్నది. కావున నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో చాలీచాలని వేతనాలతో మిల్లు కార్మికులు, హమాలీ కార్మికులు కుటుంబాల బ్రతుకులు వెల్లదీస్తున్నారు. ఇకనైనా తెలంగాణ ప్రభుత్వంపైడిమాండ్లు పరిశీలించి వాటి అమలుకు చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా తల్లాడ హమాలి బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పఠాన్, నాగుల మీరా, గార్లపాటి నాగేశ్వరరావు, రాఘవ, నారాయణ, వెంకటేశ్వర్లు, కృష్ణ ,రామకృష్ణ, రాఘవులు పాల్గొన్నారు.

# పాలెం ప్రాజెక్టు పంట కాలవలో పడి గిరిజన రైతు మృతి



**ములుగు,(వెంకటాపురం నూగూరు) జులై 27(తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉ ప్పేడు వీరాపురం పంచాయతీ టేకులబోరు గ్రామానికి చెందిన పొడెం రాజబాబు 54 సం. పాలెం ప్రాజెక్టు పంట కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. ఆదివారం ఇంటి నుండి బయటకు వెళ్లిన రాజబాబు వెంకటాపురం మండల కేంద్రానికి వచ్చి,తిరిగి కోయ బెస్తగూడెం, రాచపల్లి ఆయకట్టు ప్రాజెక్టు పంట కాలువ సమీప ఆయకట్టులో ఉన్న తన పొలం చూసేందుకు పాలెం ప్రాజెక్టు ప్రధాన పంట కాలువ దాటుతూ,కాలుజారి నీటిలో పడి పోయాడు ఎవరు గమనించకపోవటంతో ఊపిరి ఆడక మృతి చెందాడు.కాగ ఆదివారం ఉదయం రాజబాబు ఇంటి నుండి బయటకు వెళ్లి కనిపించడంవెతికన ఆచూకి తెలిటం లేదని సోమవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలాగే సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదని పోస్ట్ చేశారు. సాయంత్రం సమయంలో అటుగా వెళ్లిన కొంతమందికి నీటిపై తేలాడుతున్న మృతదేహం కనిపించింది.సమాచారాని బంధువులకు తెలిపారు.ఈ మేరకు సోమవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, గ్రామస్తులు నిర్ధారించు కొని రాజబాబు కాలువలో పడి మృతి చెందినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.రాజబాబు వ్యవసాయం చేసుకుంటూ, ప్రైవేటు ఎలక్ట్రిషన్ గా పనిచేస్తూ, కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజబాబు మృతితో టేకుల బోరు గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# గిరిజన రైతులకు న్యాయ హక్కులపై అవగాహన

**నాల్సా సంవాద్ కార్యక్రమంలో ఉచిత న్యాయ సహాయం, భూ హక్కులపై చైతన్యం**

**కొత్తగూడెం, జూలై 27 (తెలంగాణ వాణి)**
జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఆదేశాల మేరకు నాల్సా సంవాద్ కార్యక్రమంలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం లోతువాగు గ్రామపంచాయతీ పరిధిలోని పడిగ గుంపు రైతులకు సోమవారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా పారా లీగల్ వాలంటీర్ (పీఎల్వీ) ముత్తవరపు జానకిరామ్ మాట్లాడుతు గిరిజనులు తమకు చట్టాలు కల్పించిన హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వెనుకబడిన వర్గాలకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. గిరిజన రైతులకు భూ హక్కులు, అటవీ హక్కుల చట్టం, ఆర్ఓఎఫ్ఆర్, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న 1/70 చట్టం, పోడు భూముల సమస్యలు, ఉపాధి హామీ పథకం, రైతు బీమా, పంట నష్టం బీమా, రైతు భరోసా, రైతు బంధు, కనీస వేత




నాల చట్టం, ఉచిత విద్యుత్, ప్రభుత్వం గుర్తించిన విత్తనాల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.న్యాయం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి. సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కులను పరిరక్షించడమే నాల్సా సంవాద్ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని పేర్కొంటూ ప్రజల్లో న్యాయ వ్యవస్థపై విశ్వాసం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు పడిగ రామారావు, పడిగ శంకరమ్మ, తాటి శ్యామల, కుంజ రాధ, మెట్ల సంధ్యారాణి, మెట్ల ఆదిలక్ష్మి, మెట్ల మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఏల కీలక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ విజయకుమార్



**తల్లాడ, జులై 27 (తెలంగాణ వాణి) :**
మండల కేంద్రం రైతువేదిక లో నిర్వహించిన మండల బిఎల్ఏ ల సమీక్షా సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్ విజయకుమార్ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేయడంలో బిఎల్ఏల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా నమోదు, సవరణలు రాబోయే కార్యక్రమాలపై బిఎల్ఏలకు ఆమె పలు దిశా నిర్దేశాలు చేశారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. అనం తరం తల్లాడ మండలంలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్,షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్ర మంలో తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మిరెడ్డి, బిఎల్ఏ ల సత్తుపల్లి ఇంచార్జ్ రాయల రాము, జిల్లా కాంగ్రెస్ కార్య సభ్యులు గోవింద్ శ్రీనివాసరావు, దుండేటి వీరా రెడ్డి, మండల ముఖ్య నాయకులు. వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, బిఎల్ఏ లు మండల స్థాయి ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తొమ్మిదో మైల్ తండాలో కలకలం..

**ఇద్దరు చిన్నారులతో సహా వివాహిత అదృశ్యం**

**టేకులపల్లి, జూలై 27 (తెలంగాణవాణి)**
టేకులపల్లి మండలం తొమ్మిదో మైల్ తండాలో ఇద్దరు చిన్నారులతో సహా వివాహిత అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. తండాకు చెందిన భూక్య మంగీలాల్ (36) భార్య భూక్య విజయ (30), పిల్లలు అనుశ్రీ (9), మోక్షిత్ (6) ఈ నెల 16న భర్త ఇంట్లో లేని సమయంలో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలుచోట్ల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో మంగీలాల్ జూలై 20న టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినప్పటికీ ఇప్పటివరకు వారి ఆచూకీ లభించలేదు. ఈ నేపథ్యంలో బాధితుడు మంగీలాల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తన భార్య, పిల్లలను సురక్షితంగా గుర్తించి తనకు న్యాయం



చేయాలని పోలీసులను కోరారు.ఈ ఘటనపై టేకులపల్లి ఎస్ఐ తిరుపతి స్పందిస్తూ, మంగీలాల్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. స్థానికులు కూడా కేసును వేగంగా ఛేదించి అదృశ్యమైన ముగ్గురి ఆచూకీ కనుగొనాలని పోలీసులను కోరుతున్నారు.

# ప్రతిభకు పట్టం కడుతున్న యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్

**వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, ప్రశంసాపత్రాల ప్రదానం**




**హైదరాబాద్, జూలై 27 (తెలంగాణ వాణి)**
మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తూ ప్రతిభావంతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ సంస్థ పనిచేస్తోందని సంస్థ చైర్మన్, వ్యవస్థాపకుడు రవి వర్మ (చిన్ను) తెలిపారు.హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కళాభారతిలో సోమవారం నిర్వహించిన యూనివర్సల్ బుక్ ఆఫ్ గోల్డెన్ రికార్డ్ అవార్డ్స్ కార్యక్రమంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు సంగీత విభావరి, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా రవి వర్మ మాట్లాడుతూ, ప్రతిభావంతులను గుర్తించి వారికి తగిన గౌరవం కల్పించడంలో యూబీజీఆర్ సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి గ్రామానికి చెందిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని శ్రీరాం శ్రీహిత ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షల్లో 470కి 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు సత్కరించారు. ఆమె విజయానికి తోడ్పడిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజయ లక్ష్మిని కూడా అభినందించారు.అలాగే మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామానికి చెందిన తోకల లాస్య కూచిపూడి నృత్యంలో ప్రదర్శించిన ప్రతిభకు మెడల్, ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించారు. ప్రముఖ నృత్య గురువు డాక్టర్ గాల్వ యుగమని పర్యవేక్షణలో శిక్షణ పొందిన లాస్యను ఆమె తల్లిదండ్రులు శ్రీనివాస్, ప్రశాంతి సమక్షంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు లావణ్య, మౌనిక, దొరస్వామి, గంగాధర్, మీడియా పార్ట్నర్ స్వరశ్రీ, డాక్టర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.